www.prajasakti.com

ప్రజాశక్తి

సోమవారం 22 సెప్టెంబర్ 2025

5

సేవలతోనే ఉద్యోగులకు గుర్తింపు

ప్రజాశక్తి - మామిడికుదురు

విధి నిర్వహణలో సచివాలయ ఉద్యోగులు అందించే సేవలతోనే వారికి ప్రజలలో తగిన గుర్తింపు లభిస్తుందని కొమరాడ గ్రామస్తులు పేర్కొన్నారు. కొమరాడ సచివాలయంలో విధులు నిర్వహిస్తూ బదిలీ పై వేరే ప్రాంతాలకు వెళ్లిన సచివాలయ ఉద్యోగులకు స్థానికులు ఆదివారం శాలువాలు కప్పి జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. ఉద్యోగం చేసే ప్రతి చోట ఉత్తమ సేవలందించి వారి మన్ననలు పొందాలని అభిలషించారు.

బదిలీ అయిన సచివాలయ ఉద్యోగులకు సత్కారం

సొంత భూములపై హక్కేదీ..

- సెజ్ భూముల కోసం రైతుల నిరీక్షణ
- భూములపై వైసిపి హయాంలో జిఒ
- 2 వేల ఎకరాలకు పైగా అవార్డు భూములు
- నాలుగేళ్లవుతున్నా కానరాని రిజిస్ట్రేషన్లు
- పట్టించుకోని కూటమి సర్కారు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

పరిశ్రమలను తీసుకొస్తామని, భారీగా ఉపాధి అవకాశాలు కల్పిస్తామంటూ 19 ఏళ్ల క్రితం కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి, తొండంగి మండలాల్లో పలువురు రైతులు, ప్రజల నుంచి 10,500 ఎకరాలను అప్పటి ప్రభుత్వం బలవంతంగా లాక్కుంది. భూములు ఇవ్వని వారిని బెదిరించి మరీ భూసేకరణ జరిపారు. కాని నేటికీ ఒక్క పరిశ్రమ కూడా ఇక్కడ అందుబాటులోకి రాలేదు. ఒకటి రెండు చిన్న పరిశ్రమలు తప్ప పెద్ద పరిశ్రమలు ఏమీ రాలేదు. దీంతో భూములు కోల్పోయి ఉపాధికి దూరమై రైతులు, యువత రోడ్డున పడ్డారు. కాకినాడ సెజ్ కోసం బలవంతంగా పరిహారం ఇచ్చి మరీ రైతుల నుంచి ప్రభుత్వం భూములను తీసుకొని సెజ్‌కు రిజిస్ట్రేషన్లు చేయించింది. పరిశ్రమలు రాకపోవడంతో వేలాది కుటుంబాలు రోడ్డున పడ్డాయి. దీంతో దాదాపు రెండు దశాబ్దాలుగా రైతులు పలు పోరాటాలు చేశారు. సిపిఎం వారికి అండగా నిలిచింది. రాష్ట్ర స్థాయి నేతలు సైతం ఇక్కడికి వచ్చి సెజ్ ప్రాంతంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు సాగించారు. రైతులతో పాటు సిపిఎం నేతలు సైతం కేసులను ఎదుర్కొన్నారు. కోర్టులకు వెళ్లారు. నిర్బంధాలను తట్టుకున్నారు. దీంతో దిగొచ్చిన గత వైసిపి సర్కారు 2021లో అవార్డు భూములను తిరిగి ఇచ్చేందుకు జిఒ జారీ చేసింది. 2,180 ఎకరాలను రైతుల పేరిట రిజిస్ట్రేషన్ చేస్తామని చెప్పింది. కానీ నేటికీ ఈ ప్రక్రియ పూర్తి కాలేదు. కొంత మంది మాత్రం సిఫార్సులను ఉపయోగించుకుని రిజిస్ట్రేషన్లను చేయించుకున్నారు. 986 ఎకరాలు రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయి. మిగిలిన 1194 ఎకరాల రిజిస్ట్రేషన్ల కోసం 1,550 మంది రైతులు ఎదురు చూస్తున్నారు.

యు.కొత్తపల్లి మండలం రావివారి పాడులో కాకినాడ సెజ్ భూములు

యు కొత్తపల్లి మండలం శ్రీరామపురం గ్రామానికి చెందిన పీర్ల గంగాధర్ కుటుంబ సభ్యులకు రెండున్నర ఎకరాలు రెండేళ్ల క్రితం వారి పేరున రిజిస్ట్రేషన్ అయ్యింది. ఇంకా నాలుగు ఎకరాలు రిజిస్ట్రేషన్ పూర్తి కావాల్సి ఉంది. నాలుగేళ్లు గడుస్తున్నప్పటికీ నేటికీ ఈ ప్రక్రియ ప్రారంభం కాలేదు. సెజ్ పేరుతో ఉండడం వల్ల తమ భూమిపై హక్కులు లేకపోవడంతో అప్పులు పుట్టడం లేదని, సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని ఆయన వాపోతున్నారు. ఇలా పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ భూములపై ఎటువంటి హక్కు లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని బాధిత రైతులు వాపోతున్నారు. ప్రభుత్వాన్ని ప్రతిఘటించి, అనేక కేసులు ఎదుర్కొని ఆర్థిక ఇబ్బందులు పడి రిజిస్ట్రేషన్ కోసం ఎదురు చూస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదంటూ పలువురు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గత ప్రభుత్వం తమ ప్రచారం కోసం రిజిస్ట్రేషన్లు చేస్తున్నామని గొప్పలు చెప్పినప్పటికీ పూర్తి చేయలేకపోయింది. సాంకేతిక కారణాలను సాకుగా చూపుతూ అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేసింది. చివరికి అధికారం కోల్పోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పలుమార్లు రైతులు పాలకులకు మొరపెట్టుకున్నా వినిపించుకోవడం లేదు. కొద్దిరోజుల క్రితం డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌ను రైతులు కలిసి తమ బాధను చెప్పుకున్నారు. ఏడాదిన్నర కావొస్తున్నా కూటమి సర్కారు తమ సమస్యలను విస్మరిస్తుందంటూ బాధిత రైతులు ఈ సందర్భంగా వాపోతున్నారు. నాలుగేళ్లు గడిచినప్పటికీ భూములపై నేటికీ హక్కు లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాటిని తామే సాగు చేసుకుంటున్నామని, ప్రభుత్వ పథకాలు ఏవీ అమలు కావడం లేదన్నారు. ఈ నేపథ్యంలో తక్షణమే అధికారులు స్పందించి మిగిలిన రైతులకు రిజిస్ట్రేషన్లు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఆన్‌లైన్‌లో సెజ్ పేరునే ఉంది

కాకినాడ సెజ్ కోసం భూములను సేకరించినప్పుడు నేను ఎటువంటి పరిహారం తీసుకోలేదు. 273/3, 326,308, 292 సర్వే నెంబర్లలో 10 ఎకరాల భూమి ఉంది. నాకున్న భూమి సెజ్‌లో ఉన్నట్టు ఆన్‌లైన్‌లో చూపిస్తోంది. ఇద్దరు కుమార్తెలకు పెళ్లిళ్లు చేయాలి. భూమి అమ్మి చేద్దామంటే సెజ్ పేరున ఉండటంతో అమ్మకం కుదరట్లేదు. మా భూమిపై హక్కు కోసం అనేకేళ్లుగా తిరుగుతున్నా న్యాయం జరగడం లేదు.

-రావి వెంకట రమణ, రైతు, రావివారిపాడు, యు.కొత్తపల్లి మండలం.

మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణపై

నేడు రౌండ్ టేబుల్ సమావేశం

ప్రజాశక్తి - అమలాపురం

రాష్ట్రంలో 10 మెడికల్ కాలేజీలను పిపిపి పేరుతో ప్రయివేటుపరం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా సెప్టెంబర్ 22న సోమవారం సిపిఎం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తోందని పార్టీ జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు, ప్రముఖులను ఆహ్వానిస్తున్నామని ఆయన తెలియజేశారు. ఈ సమావేశాన్ని సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు అమలాపురం మార్కెట్‌వీధిలో గల సిఐటియు కార్యాలయం నిర్వహిస్తారని ఆయన తెలియజేశారు. రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతున్నప్పటికీ ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోవడానికి సిద్ధపడకపోవడం గర్హనీయం అన్నారు. పది మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నిర్మించి, నిర్వహించాలని తద్వారా అభివృద్ధికి, పేద, ఎస్‌సి, ఎస్‌టి, బిసి విద్యార్థులకు న్యాయం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని సిపిఎం కోరుతోందన్నారు. మన జిల్లాలో అమలాపురం రూరల్ మండలం కామనగరువు సమనస ప్రాంతంలో నిర్మిస్తున్నటువంటి మెడికల్ కాలేజీ మధ్యలోనే నిర్మాణ పనులు ఆపేసారన్నారు. ఈ కాలేజీ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి పేదలకు వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణపై జరుగుతున్న ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులు, ప్రముఖులు, ప్రజాతంత్రవాదులు పాల్గొని విజయవంతం చేయాలని వెంకటేశ్వరరావు కోరారు.

25న గుంటూరులో యుటిఎఫ్ రణభేరి సభ

ప్రజాశక్తి - అమలాపురం

గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం ఆవరణలో ఈ నెల 25న ఉదయం 10 గంటలకు ఉపాధ్యాయుల ఆర్థిక సమస్యలు, విద్యారంగ సమస్యలు పరిష్కారం కోరుతూ రాష్ట్ర స్థాయి బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.సురేంద్రకుమార్, ఎంటివిఎఎస్. సుబ్బారావు తెలియజేశారు. ఆదివారం అమలాపురం యుటిఎఫ్ ఆఫీసులో జిల్లా ఆఫీసు బేరర్ల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 15 నుంచి 19 వరకు రాష్ట్ర వ్యా ప్తంగా రణభేరి జాతా నిర్వహించామన్నారు. అన్నీ జిల్లాలలో జాతాకు ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున సంఘీభావం తెలియజేశారని అన్నారు. ఈ రణభేరి ముగింపు సభ 25న జరుగుతుందని అన్ని మండలాల నుంచి ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎస్.జ్యోతి బసు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రభుత్వ అకాడమిక్ విధానాలపై తీవ్రమైన వ్యతిరేకతతో ఉన్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలైనా డిఎగానీ, ఐఆర్‌గానీ ఇవ్వకపోవడంపై ఉద్యోగులు, ఉపాధ్యాయులు అసంతృప్తితో ఉన్నారని అన్నారు. 25న జరిగే రణభేరి సభలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకులు

350 మందికి ఉచిత వైద్యపరీక్షలు

ప్రజాశక్తి - మండపేట

స్థానిక టౌన్ హాల్లో ఆదివారం రాజమహేంద్రవరం రీజియన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో 350 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ షేక్ వసీమ్ రజా అన్సారీ (ఎమ్ఎస్ఆర్థో) డాక్టర్ ఎండి నిహల అష్వా(డెంటల్), డాక్టర్ బిల్లాల్ మహమద్(ఎండిఎనస్థీషియా), డాక్టర్ షేక్ నీలోఫర్ (ఎండి పల్మనాలజీ) రోగులకు షుగర్, బ్లడ్ యూరియా, రక్తపోటు, బిఎమ్‌డి ఎముకలు సాంద్రత తెలిపే పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ చాలామంది ప్రజలు మాకు ఏవిధమైన సమస్యలు లేవని పరీక్షలు చేయించుకోరు. అటువంటి వారు అధికరక్తపోటు, అధిక షుగర్, కొలెస్ట్రాల్ వల్ల గుండెపోటు, న్యూరాలజీ జబ్బులు వస్తున్నాయని అన్నారు. ఇలాంటి ఉచితవైద్యశిబిరాల వల్ల కంప్లైంట్‌లు తెలియడంతో పాటు ఆరోగ్య శ్రద్ధ వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పియంపి జిల్లా అధ్యక్షులు కోన సత్య నారాయణ, మహమ్మద్ రహీమ్, కరీం, మండిపూడి చంద్రశేఖర్, జగతా రఘువీర్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు, పాల్గొన్నారు.

మండపేటలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

రాజ్యాంగ రక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి - ఐ.పోలవరం

రాజ్యాంగాన్ని రక్షణ అందరి బాధ్యతని రాజ్యాంగ పరిరక్షణ సమితి పేర్కొంది. కేశనకుర్రు పంచాయతీ పరిధిలోని జై బుద్ధ నగర్, జైభీమ్ నగర్ తదితర గ్రామాల్లో ఆదివారం గడపగడపకు భారత రాజ్యాం గం అనే కార్యక్రమంలో భాగంగా రాజ్యాంగం పై సదస్సు జరిగింది. ముందుగా ఆయా గ్రామాల్లోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యలమంచిలి సురేష్, సుధీర్, కుంచే చినబాబు, తాటిపాక దుర్గ బాబు, శరత్, మోర్త ధనకాసులు, గిడ్ల రమేష్, వాకపల్లి వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

ఆలమూరు మండలాన్ని తూ.గో జిల్లాలో కలపాలి

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని జొన్నాడ కళ్యాణ మండపం నందు ఆదివారం ఆలమూరు మండలాన్ని తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేయాలనే నినాదంతో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సుమారుగా వందవంది మండలానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, విద్యార్థి సంఘ నాయకులు, పెన్షన్ సంఘ నాయకులు, ప్రజలు, ఉపాధ్యా యులు హాజరయ్యారు. ఈ సందర్భ ంగా జెఎసి సభ్యులు మాట్లాడుతూ ఆలమూరు మండలాన్ని తూర్పుగోదావరి జిల్లాలో కలుపవలసిన ఆవశ్యకత, మండల ప్రజల అవసరాలపై మాట్లాడారు. తదుపరి కార్యాచరణ త్వరలోనే ప్రకటిస్తామని వారంతా వివరించారు. కేవలం ఆలమూరు మండలం మాత్రమే తూర్పుగోదావరి జిల్లాలో కలపాలని నియోజకవర్గ ప్రస్తావన ఏమీ కార్యా చరణలో లేదన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఆలమూరు మండలం ఉండడం వలన జిల్లా కేంద్రమైనటు వంటి అమలాపురం కలెక్టరేట్‌కు ప్రజలు వెళ్లడానికి సుమారు 56 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయవలసి వస్తోందన్నారు. దీంతో ఎన్నో రకాల ఇబ్బందులు మనమంతా ఎదుర్కొంటు న్నామని, కాబట్టి ఈ మండలాన్ని తప్పనిసరిగా రాజమ ండ్రిలో విలీనం చేయాలని సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానించారు. తదుపరి సమావేశంలో మండ ల అఖిలపక్ష కమిటీ ఎన్నిక జరుగుతుందని అప్పుడు పూర్తికార్యాచరణ ప్రకటిస్తామని వారు వివరించారు.

జొన్నాడ కల్యాణ మండపంలో సమావేశమైన అఖిలపక్ష కమిటీ

ఎస్‌పి కృష్ణారావుకు ఆత్మీయ వీడ్కోలు

ప్రజాశక్తి - అమలాపురం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్‌పిగా విధులు నిర్వహించి, పల్నాడు జిల్లాకు బదిలీ అయిన బి.కృష్ణారావుకు అమలాపురం ఎ-1 ఫంక్షన్ హాలులో ఆదివారం సిబ్బంది ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎస్‌పి బి.కృష్ణారావు మాట్లాడుతూ జిల్లాలో పని చేసిన కాలం తన జీవితంలో మధురస్మృతిగా నిలిచిపోతుందన్నారు. ప్రజలు, అధికారులు, సిబ్బంది అందించిన సహకారంతో జిల్లాను శాంతి భద్రతల పరంగా ముందంజలో నిలబెట్టామని, సమిష్టి కృషి వలన నేర నియంత్రణ, చేధనలో మంచి ఫలితాలు సాధించామని తెలిపారు .జిల్లాలో మరో సంవత్సరం పని చేస్తానని భావించినా ఆకస్మికంగా బదిలీ జరిగిందని, అయినప్పటికీ అందరి సహకారాన్ని జీవితాంతం మరువనని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హాజరైన నూతన ఎస్‌పి రాహుల్ మీనా మాట్లాడు తూ..బి.కృష్ణారావు శాంతి భద్రతల పరిరక్షణలోనూ, పోలీసు యంత్రాంగ అభివృద్ధి కార్యక్రమాల్లోనూ మంచిబాట వేశారన్నారు. ఈ కార్యక్రమానికి నూతన ఎస్‌పి రాహుల్ మీనా, అదనపు ఎస్‌పి ఎవిఆర్‌పిబి.ప్రసాద్, ఎఎ, డిఎస్‌పిలు, ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, ఇతర అధికారులు మరియు సిబ్బంది హాజరయ్యారు.

ఎస్‌పి కృష్ణారావును సన్మానిస్తున్న పోలీస్ సిబ్బంది

సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - ఐ.పోలవరం

సంక్షేమం, అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు అన్నారు. జి.వేమవరం గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద చోడిశెట్టి బ్రహ్మానందం, లంకలపల్లి దుర్గారాణి, టిడిపి కూటమి నాయకులు ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు సాగిరాజు సూరిబాబురాజు, మాజీ ఎంఎల్‌ఎ చెల్లి వివేకానంద సమక్షంలో ఆసుపత్రి బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ నిర్మాణం కొరకు రూ.33 లక్షలతో ఎంఎల్‌ఎ సుబ్బరాజు ఆదివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు పెంటా రవి ప్రసాద్, చిక్కాల శ్రీనివాస్, నీటి సంఘం డిసి వైస్ ఛైర్మన్ చోడిశెట్టి నాగబాబు, సాగి వెంకట పతిరాజు, లంకల పల్లి మునిరాజు, కర్నిడి వెంకట భైరవమూర్తి, కాగిత బాలయోగి, మెల్లం సత్యనారాయణ, పెద్దిరెడ్డి వెంకటేశ్వరరావు, డాక్టర్ ఆకుల సత్తిబాబు, కోళ్ల దొరబాబు, రేవు సురేష్ బాబు, ఈతకోట శ్రీనివాసరరావు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు

నేడు యథావిధిగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక కలెక్టరేట్‌లో సోమవారం ఉదయం 10 గంటల నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహిస్తారని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. అర్జీదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాక పోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నెంబర్ కు కాల్ చేయ వచ్చునన్నారు. 'మీకోసం డాట్ ఎపి డాట్ జిఒవి డాట్ ఇన్ వైబ్‌సైట్ నందు అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ మహేష్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఉదయం 10 గంటల నుంచి మధ్యా హ్నం 1 గంటల వరకు నిర్వహిస్తారన్నార. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొం టారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీదారులు తమ వివరాలతో పాటు వారి సమ స్యలకు సంబంధించి అర్జీలను రాత పూర్వకంగా అందజేయాలని కలెక్టర్ అన్నారు. సమస్య పరిష్కా రమైనప్పుడు అర్జీదారుని ఫోన్‌కి మెసేజ్‌వస్తుందని అన్నారు. అర్జీదారులు వారి ఫోన్‌ను చెక్ చేసుకోవాలని ఆయన అన్నారు. నోటీసులు, ఎండార్స్‌మెంట్‌ను వాట్సాప్‌లో పంపడం జరుగుతుందని అన్నారు. మండల, డివిజన్, పురపాలక సంఘ స్థాయిలలో ప్రజా సమస్యల పరిష్కార వేదికకార్యక్రమాలు ఆ యొక్క స్థాయి సమస్యలపై యథావిధిగా కొనసాగుతాయని అన్నారు. అర్జీదారులు కేవలం జిల్లాస్థాయిలో సమస్యల పరిష్కారం కొరకు మాత్రమే కలెక్టరేట్ నందు పిజిఆర్ఎస్ కార్య క్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆ యన విజ్ఞప్తి చేశారు.

గ్రామాల్లో రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యత

ప్రజాశక్తి - మామిడికుదురు

గ్రామీణ ప్రాంతాల్లో అధ్వానంగా ఉన్న రోడ్ల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తోందని రాజోలు ఎంఎల్‌ఎ దేవ వరప్రసాద్ పేర్కొన్నారు. ఎండిఆర్ నిధులు రూ.60 లక్షలతో చేపట్టనున్న మగటపల్లి-మోరిపోలం బిటి రోడ్డు నిర్మాణ పనులకు ఆదివారం ఎంఎల్‌ఎ శంకు స్థాపన చేశారు. అనంతం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అధ్వానంగా ఉన్న రోడ్లను గుర్తించి శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పి ఛైర్మన్ నామన రాంబాబు, జడ్‌పిటిసి సభ్యుడు కశిరెడ్డి అంజిబాబు, ఎంపిపి కుసుమ వనజకుమారి, సర్పంచ్ సూరిసెట్టి లక్ష్మి, ఈదరాడ సొసైటీ ఛైర్మన్ బొలిశెట్టి జగదీష్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్‌ఎ దేవ వరప్రసాద్

కార్టూ'నిజం'



సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - రామచంద్రపురం

నియోజకవర్గంలో వివిధ కారణాలతో అనారోగ్యం పాలైన వారి వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను ఆదివారం మంత్రి వాసంశెట్టి సుభాష్ క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భ ంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యతన ఇస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 15 నెలల కాలంలోనే రామచంద్రపురం నియోజకవర్గంలో పలు దఫాలుగా సిఎం రిలీఫ్‌ఫండ్ కింద చెక్కులను బాధిత కుటుంబాలకు అందించామని అన్నారు. ఆదివారం 21 మంది లబ్ధిదారులకు రూ.13,12,183 చెక్కులను పంపిణీ చేశామని అన్నారు. ఆరోగ్యశ్రీలో వీలు కాని, అత్యవసర పరిస్థితుల్లో వైద్య చికిత్స చేసుకున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి అందించి ఆదుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, రామ చంద్రపురం రూరల్, కె.గంగవరం మండలాల టిడిపి అధ్యక్షులు ఉండవిల్లి శివ, కొత్తపల్లి శ్రీనుబాబు, మేడిశెట్టి రవికుమార్, పలువురు కూటమి పార్టీ నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు చెక్కులను అందజేస్తున్న మంత్రి సుభాష్

శంకరరావు సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి - మామిడికుదురు

మామిడికుదురుకు చెందిన శెట్టి బలిజ నేత కీ.శే వాసంశెట్టి శంకరరావు రాజోలు తాలూకా శెట్టిబలిజ సంక్షేమ సంఘం అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని సంఘ అధ్యక్షులు కాండ్రేగుల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కాండ్రేగుల రాము పేర్కొన్నారు. మామిడికుదురులో ఆదివారం జరిగిన సమావేశంలో శంకరరావు కుటుంబానికి సంఘం తరపున రూ.60,101 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ మొత్తాన్ని మృతుని భార్య వాసంశెట్టి కనకదుర్గకు అందించారు. సంఘం కోసం ఎనలేని సేవలందించిన శంకరరావు మృతి సంఘానికి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ గుబ్బల శ్రీనివాస్, గుబ్బల మనోహర్, కాండ్రేగుల శ్రీనివాస్, బొక్కా వెంకటేశ్వరరావు, జోగి రామకృష్ణ, కడలి నూకరాజు, పెచ్చెట్టి సత్య చంద్ర, చిట్టూరి గణేశ్వరరావు, వాసంశెట్టి బాబి,కడలి రమేష్ తదితరులు పాల్గొన్నారు

మృతుని కుటుంబానికి రూ.60వేల సాయంఅందజేస్తున్న శెట్టిబలిజ సంక్షేమ సంఘం

ఆదిరెడ్డి ఈవెంట్స్‌కు టైమ్స్ బిజినెస్ అవార్డు

ప్రజాశక్తి - రావులపాలెం

మండల కేంద్రం రావులపాలెం కు చెందిన ఆదిరెడ్డి ఈవెంట్స్ అండ్ ఫెసిలిటేటర్స్ సంస్థ విశిష్ట గౌరవాన్ని దక్కించుకుంది. ప్రతిష్టాత్మక టైమ్స్ బిజినెస్ అవార్డ్స్ కార్యక్రమంలో ఈవెంట్స్ మేనేజ్‌మెంట్ విభాగంలో 'యంగ్ అచీవర్' పురస్కారాన్ని ఈ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జి.అనిల్ రెడ్డి అందుకున్నారు. ఎస్‌ఎల్‌వి గ్రూప్, టైమ్స్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం విజయవాడ ఎ ప్లస్ కన్వెన్షన్ లో నిర్వహించిన ఈ వేడుకలో వివిధ రంగాల్లో కృషి చేసిన యువ పారిశ్రామిక వేత్తలకు అవార్డులు ప్రదానం చేశారు. ఇందులో భాగంగా కార్పొరేట్ ఈవెంట్స్, వివాహాలు, సామాజిక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తూ, సృజనాత్మక ఆలోచనలతో వినూత్న ఈవెంట్ మేనేజ్‌మెంట్‌కు మార్గదర్శకులుగా నిలుస్తున్న అనిల్ రెడ్డికి ఈ పురస్కారం అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రముఖులు హాజరయ్యారు. ప్రముఖ సినీ నటి రాశీఖన్నా చేతుల మీదుగా అనిల్ రెడ్డికి ఈ అవార్డును అందజేశారు.

అవార్డు అందుకుంటున్న అనిల్ రెడ్డి

నేరాలు ఘోరాలు

జంట హత్యల కేసులో నిందితుని అరెస్టు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మండలంలోని తాటిపర్తి గ్రామంలో జంట హత్యల కేసులో నిందితుడైన రంపం గంగాధర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ జి.శ్రీనివాస్ మాట్లాడారు. మండలంలోని తాడిపత్రి గ్రామంలో ఇద్దరు వ్యక్తులను హత్య చేసి, మరొకరిపై అత్యాయత్నం చేసిన సంఘటనలో గంగాధర్‌కు బంధువులైన రంపం శ్రీనివాస్, తోరాటి సూరిబాబు లక్ష రూపాయలు అప్పు ఇవ్వడమే కాకుండా, వారిద్దరూ మధ్యవర్తులుగా ఉండి కుంపట్ల సూరిబాబు నుంచి రూ.4 లక్షలను అప్పుగా ఇప్పించారు. ఈ అప్పు కోసం కొంతకాలంగా గంగాధర్‌ను ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే నిందితుడు గంగాధర్ బాధితులైన రంపం శ్రీనివాస్, తోరాటి సూరిబాబులను అప్పు విషయమై మాట్లాడదామని ఇంటి నుంచి రాత్రి 8 గంటల సమయంలో బయటకు పిలిచాడు. బిర్యానీ పార్టీ ఇస్తానని చెప్పి వారు కౌలు చేసుకుంటున్న మొగిలి చిన్న పొలం భావి వద్దకు తీసుకుని వెళ్లి అక్కడ వారిద్దరు నూతి గట్టుమీద కూర్చుని ఫ్రైడ్ రైస్ తినే క్రమంలో అదును చూసి వాళ్ళిద్దరిని నూతిలోకి తోసి హత్య చేశాడు. అనంతరం అదే రాత్రి మరో వ్యక్తి కుంపట్ల సూరిబాబును గొల్లప్రోలు వెళ్లి టీ తాగొద్దామని తన బైక్‌పై ఎక్కించుకొని తాటిపర్తిలో ఉన్న పుంత రోడ్డులోని శుద్ధ గడ్డ వాగు దగ్గర కావాలనే ముందుగా తన సెల్ ఫోన్ పడవేసి సూరిబాబు సెల్ ఫోన్ తీసుకుని లైట్ వేసి వెతుకుతున్నట్లుగా నటించి శుద్ధ గడ్డ కాలువలో ముంచి చంపడానికి ప్రయత్నించాడు. అతను తప్పించుకుని పారిపోయి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఉదయం గ్రామానికి వచ్చి జరిగిన విషయాన్ని మృతులు బంధువులకు తెలియపరచగా వారు కౌవులు చేసు కుంటున్న మొగలిచిన్నగారి పొలంలో ఉన్న నూతిలో మతదేహాలు గుర్తించారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు తెలిపారు. నింది తునికి కోసం నాలుగు ప్రత్యేక బృందాలు గాలించగా నింది తుడైన రంపం గంగాధర్ పిఠాపురం రైల్వే స్టేషన్‌లో వేరే పారిపోయేందుకు ప్రయత్నిస్తుండగా అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ కేసులో గంగాధర్‌తో పాటు ఇంకా ఎవరైనా ఉన్నారా? అనే కోణంలో కేసును దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ ఎన్.రామకృష్ణ, రైటర్ గంగాధర్, కానిస్టేబుల్ రెడ్డి పాల్గొన్నారు.

గంజాయి ముఠా అరెస్టు

ప్రజాశక్తి - కరప

మండలంలోని జెడ్.బావారం గ్రామంలో గంజాయి ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. ఎస్ఐ టి.సునీత తెలిపిన వివరాల ఇవి.. జెడ్ భావారం గ్రామానికి చెందిన గుణ్ణం రాజశేఖర్ ఇంటి వద్ద కొంతమంది వ్యక్తులు గంజాయితో ఉన్నారని వచ్చిన సమాచారంతో తహశీల్దార్ టి.దుర్గాప్రసాద్, ఎస్ఐ సునీత, వీఆర్ఒ, పోలీసు సిబ్బందితో కలిసి దాడి చేశారు. గున్నం రాజశేఖర్ ఇంటి వద్ద ఉన్న గుణ్ణం రాజశేఖర్, వెన్నపు లక్ష్మీగణపతి, వాసంశెట్టి బన్ని, సత్యలను అరెస్టు చేశారు. మరో ముద్దాయి పరారయ్యాడు. వీరి నుంచి 3.174 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడైన గున్నం రాజశేఖర్ ఒక తెలుగు దినపత్రికలో రిపోర్టర్‌గా పని చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి - జగ్గంపేట

జగ్గంపేట శివారు జగనన్న కాలనీలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో నలుగురిని అరెస్టు చేసినట్లు సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ తెలిపారు. ముందస్తు సమాచారంతో ఎస్ఐ రఘునాథ్‌రావు, సిబ్బందితో కలిసి దాడి చేశారని తెలిపారు. ఈ దాడిలో నలుగురిని అరెస్టు చేసి, వారి నుంచి రూ.5100 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

పేకాడుతున్న 11 మంది అరెస్ట్

ప్రజాశక్తి - రాజోలు

స్థానిక యూత్ క్లబ్ ఆవరణలో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై ఆదివారం రాజోలు సిఐ టివి.నరేష్‌కుమార్, ఎస్ఐ రాజేష్‌కుమార్ దాడి చేశారు. ఈ దాడిలో పేకాడుతున్న 11 మంది అదుపులోకి తీసు కున్నారు. వారి నుంచి రూ.18 వేల నగదు, 9 సెల్ ఫోన్లు, నాలుగు మోటర్‌సైకిళ్ల స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పురుగు మందు తాగిన యువకుని మృతి

ప్రజాశక్తి - సీతానగరం

తల్లిదండ్రులు మందలించారని ఒక యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని వంగలపూడిలో చోటు చేసుకుంది. సుంకవల్లి నరేంద్ర కుమార్ (20)ను శనివారం తల్లిదండ్రులు బాధ్యతగా ఉండాలని మందలించారు. దీంతో మనస్తాపం చెందిన నరేంద్ర కుమార్ గడ్డి మందు తాగి అపస్మారస్థితిలోకి వెళ్ళాడు. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన నరేంద్ర కుమార్‌ని రాజమండ్రిలో ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో ఆదివారం మృతి చెందాడు. తండ్రి సుంకవల్లి వెంకటేశ్వరరావు ఫిర్యాదు మేరకు సీతానగరం పోలీసులు కేసు నమోదు చేసారు.

సారాతో వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి-గోకవరం

వెదురుపాక గ్రామానికి చెందిన కోమటి శ్రీను సారా తయారు చేస్తున్నాడనే సమాచారంతో పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. సారా బట్టీపై దాడిచేసి అతని వద్ద నుండి సుమారు 30 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, నిందితుడిని రిమాండ్‌కు తరలిస్తామని గోకవరం ఎస్ఐ పవన్ కుమార్ తెలిపారు.

పెట్రోల్ బంక్ సిబ్బందిపై దాడి

ప్రజాశక్తి - యానాం

యానాంలోని ద్రాక్షారామ రోడ్‌లో ఉన్న పెట్రోల్ బంకు సిబ్బందిపై ముగ్గురు వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. ఆదివారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో మద్యం సేవించి సిబ్బందితో ఘర్షణకు దిగారు. అనంతరం పెట్రోల్ బంకులో ఉన్న సామగ్రిని ధ్వంసం చేసి, సిబ్బందిపై దాడి చేశారు. ఈ దాడిలో పెట్రోల్ బంక్ సిబ్బందిలో ఒకరికి తీవ్ర గాయాలు కావడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని ఆ ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. స్టేషన్ ఇన్‌ఛార్జ్ పెంకె గణేష్ నిందితులపై కేసు నమోదు చేసి పరిపాలనాధికారి అంకిత్‌కుమార్ ముందు హాజరు పరిచారు. వారికి ఆరు రోజుల రిమాండ్ విధించారు.

కార్మికులు ఇఎస్ఐలో నమోదు కావాలి

ప్రజాశక్తితో ఇఎస్ఐ బ్రాంచ్ మేనేజర్ డి. శ్రీనివాసరావు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ సిబ్బంది, వివిధ కంపెనీలలో పనిచేస్తున్న కార్మికులు విధిగా ఇఎస్ఐలో నమోదు చేయించుకోవాలని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఇఎస్ఐ బ్రాంచ్ మేనేజర్ డి.శ్రీనివాసరావు తెలిపారు. కార్మిక రాజ్య బీమా చట్టం క్రింద నమోదయి ఉన్న వారు అస్వస్థతకు గురి అయినపుడు, కార్మికురాలు ప్రసవించినప్పుడు, ఉద్యోగ సంబంధమైన ప్రమాదాలకు గురైనపుడు లేదా మరణించినా ఇతర వృత్తి సంబంధమైన కారణాల వలన పనికి వెళ్ళ లేని స్థితిలో ఉన్నప్పుడు ఆర్థిక సహాయం చేయడానికి అలాగే అతనికి, వారి కుటుంబ సభ్యులకు అన్ని రకాల వైద్య సౌకర్యం కల్పించడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ఈ పథకానికి సంబంధించిన పలు అంశాలపై ఆయన 'ప్రజాశక్తి' ముఖాముఖిలో వివరించారు.

ఈ బీమా ప్రయోజనాలు ఏమిటి.?

ఇతర ఇన్సూరెన్స్ సంస్థలు (బీమా సంస్థలలో) మాదిరిగానే బీమా అనే స్వభావం కార్మిక రాజ్య బీమా చట్టంలో నిబిడీకృతమైవున్నది. కానీ ఇతర బీమా సంస్థలు కేవలం ఒకటే చందాకు ఒకటే ప్రయోజనం చేకూర్చుతాయి. కానీ కార్మిక రాజ్య బీమా పథకం ఒకే చందా ద్వారా బహుళ ప్రయోజనాలు పొందటానికి ఉద్దేశించబడ్డాయి. ముఖ్యమైన ఐదు ప్రయోజనాలతో పాటు అదనంగా మరో ప్రయోజనాలు, మొత్తము 15 ప్రయోజనాలు ఈ పథకం ద్వారా లభిస్తాయి.

నిబంధనలు ఏమిటి.?

ఏదైనా పరిశ్రమ గాని లేదా సంస్థ గాని కనీసం పది మంది కార్మికులను ఉపయోగించుకొంటూ తయారీ రంగంలో ఉన్న అన్ని పరిశ్రమలు, రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన సంస్థలకు ఇఎస్ఐ పథకం తప్పనిసరిగా వర్తిస్తుంది. వార్తా పత్రికలు, సినిమా హాళ్లు, రవాణా సంస్థలు, దుకాణాలు, సంస్థలు, హోటళ్లు, ప్రయివేట్ విద్యా సంస్థలు, ప్రయివేట్ ఆసుపత్రులు తదితర సంస్థలకు ఈ చట్టం వర్తిస్తుంది. ఆయా యాజమాన్యాలు ఈ చట్టాన్ని తప్పనిసరిగా అమలు చేయాలి. చట్టాన్ని అమలు చేయని వారు చట్టంలో నిర్దేశించిన విధంగా శిక్షార్హులు అవుతారు.

ఎంత వేతనం పొందుతున్న వారు ఈ పథకానికి అర్హులు.?

ఈ చట్టం పరిధిలోకి వచ్చు కార్మికులు ఈ చట్టం ఏదైనా పరిశ్రమలకు, సంస్థలకు వర్తింపచేసిన తేదీ నుంచి అందులో పనిచేస్తున్న కార్మికులు ఎవరైతే వారి నెల సరి వేతనం రూ.21 వేలు అంతకంటే తక్కువ పొందుతున్న వారికి మాత్రమే వర్తిస్తుంది.

ఏ విధంగా నమోదు చేయించుకోవాలి.?

ఈ చట్టం పరిధిలోని వచ్చే కర్మాగారాలు, సంస్థలు, ఇఎస్ఐ చట్టం ప్రకారం నమోదు చేసుకోవడానికి వెబ్ పోర్టల్స్ ద్వారా ఆన్-లైన్లో రిజిస్టర్ చేసుకోవాలి. పరిశ్రమ నమోదు సమయంలో అందులో పని చేస్తున్న మొత్తం కార్మికులను నిబంధనలు మేరకు నమోదు చేయాలి.

ఈ పథకానికి వనరులు ఏ విధంగా సమకూరుతాయి.?

ఉద్యోగుల నుంచి వచ్చే చందాల ద్వారా ఇఎస్ఐ పథకానికి ఆర్థిక వనరులు సమకూరుతాయి. ఉద్యోగులకు చెల్లించే మొత్తం వేతనంపై యజమాని వాటాగా 3.25 శాతాన్ని, 0.75 శాతాన్ని ఉద్యోగుల వాటాగా మొత్తం 4 శాతం యాజమాన్యం చెల్లిస్తుంది. యాజమాన్యం తమ నెలసరి ఇఎస్ఐ చందాలను ఆన్ లైన్ ద్వారా ప్రస్తుత నెలా చందాను దాని తరువాతి వచ్చే నెల 16వ తేదీ లోపు చెల్లించాలి.

యాజమాన్యానికి ఏయే ప్రయోజనాలు కలుగుతాయి.?

వర్క్ మెన్ కాంపెన్సేషన్ చట్టం 1923, మెటర్నిటీ చట్టం 1961 అమలు నుంచి పూర్తిగా మినహాయింపు ఉంటుంది. కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు వైద్య సదుపాయం కల్పించే బాధ్యత నుంచి వెసులుబాటు కలుగుతుంది. యాజమాన్యాపు చందా మొత్తం అదాయపు పన్ను నుంచి మినహాయింపు ఉంటుంది. యజమానికి బీమా రక్షిత కార్మికులు ఉండడం వలన సబంధిత కర్మాగార లేదా సంస్థల ఉత్పాదక శక్తి పెరగడానికి దోహద పడుతుంది. ఈ పథకంకు సంబంధించి మరిన్ని వివరాలకు సందేహాల నివృత్తికి రీజినల్ పరిధిలోని మీ సమీప ఇఎస్ఐ కార్యాలయాలను సందర్శించవచ్చు. ఇతర వివరాలకు ఇఎస్ఐ బ్రాంచ్ మేనేజర్ ఫోన్ నెంబర్ 9441405622 ఫోన్ చేసి ఇతర వివరాలు తెలుసుకోవచ్చు.

మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

ప్రజాశక్తి - తాళ్ళరేవు

ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు అన్నారు. ఆదివారం గాడిమొగ పిహెచ్‌సి ఆవరణలో రూ.34.65 లక్షలతో నిర్మించనున్న బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ (లేబరేటరీ) నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. గ్రామ సర్పంచ్ కామాడి గోవలక్ష్మి అధ్యక్షతన జరిగిన సభ జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు కామాడి మాతరాజు, వైదాడి నూకరాజు పలు సమస్యలను ఎంఎల్ఎ దృష్టికి తీసుకొచ్చారు. ఆసుపత్రిలో అంబులెన్స్ ఉంటే డ్రైవర్ ఉండడని, డ్రైవర్ ఉంటే అంబులెన్స్ పని చేయదని వివరించారు. గుండె సంబంధిత రోగులకు ఆసు పత్రిలో మందులు అందుబాటులో లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రిలయన్స్ కంపెనీతో జరిగిన ఒప్పందం మేరకు ఆసుపత్రి నిర్వహణ కంపెనీయే భరించాల్సి ఉందని అన్నారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ అంబులెన్స్ డ్రైవర్‌ను నియమిస్తామని, ఆసుపత్రికి అవసరమైన మందులు, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి కలెక్టర్‌కు తెలియజేస్తామని అన్నారు. ఈ కార్య క్రమంలో ఎంపిపి రాయుడు సునీత, టిడిపి మండల అధ్యక్షులు దూళిపూడి వెంకటరమణ, డిసి ఛైర్మన్ వేగేశ్న భాస్కరరాజు, నాయకులు ఉంగరాల బూరి బాబు, పొన్నమండ రామలక్ష్మి, మందాల గంగ సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

భీమశంకర్‌కు పలువురి పరామర్శ

ప్రజాశక్తి - రామచంద్రపురం

అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంటపల్లి భీమశంకర్ తండ్రి వెంటపల్లి సూర్యారావు (85) కన్నుమూశారు. ఈ మేరకు కందుల పాలెం లోని ఆయన స్వగృహంలో ఆదివారం పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు భీమశంకర్ కుటుంబాన్ని పరామర్శించారు. ఆయనను పరామర్శించిన వారిలో రామచంద్రపురం నియోజకవర్గ ప్రింట్ మీడియా అధ్యక్షులు చొప్పెల్ల దేవనందం, రామచంద్రపురం నియోజకవర్గ మైనార్టీ బిసి సంఘం అధ్యక్షులు యాట్ల నాగేశ్వరరావు, ద్రాక్షారామం జైభీమ్ సంఘం అధ్యక్షులు గుబ్బల శ్రీనువాస రావు. పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.సిద్ధు, మాజీ ఎంపిటిసి సభ్యులు, గ్రామ ఉప సర్పంచ్ రామకృష్ణ తదితరులు ఉన్నారు.

నూతనంగా ఎన్నికైన పంచాయతీరాజ్ కపిలేశ్వరపురం సమితి కార్యవర్గం

పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిూస్ అసోసియేషన్ ఎన్నిక

ప్రజాశక్తి - ఆలమూరు

ఎపి పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిూస్ అసోసియేషన్ కపిలేశ్వరపురం సమితి యూనిట్ ఎన్నికలు ఆదివారం మండల కేంద్రం ఆలమూరు మండల ప్రజా పరిషత్ మీటింగ్ హాల్ నందు నిర్వహించారు. ఇందులో ఆలమూరు, కపిలేశ్వరపురం, మండపేట, కె.గంగవరం మండలాలలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు హాజరయ్యారు. అలాగే ఈ ఎన్నికల నిర్వహణకు జడ్‌పి మినిస్టీరియల్ ఎంప్లాయిూస్ జిల్లా ఎన్నికల అధారిటీ భాస్కర్, సతీష్ విచ్చేసి ఎన్నికలు జరిపించారు. ఎన్నికైన వారిలో సమితి యూనిట్ ప్రెసిడెంట్గా కె.గంగవరం ఎఒ టివిఎస్.రెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌గా ఆలమూరు సీనియర్ అసిస్టెంట్ కె.శ్రీనివాసరావు, సెక్రటరీగా మండపేట జూనియర్ అసిస్టెంట్ ఎస్‌విపిఎంపి గోపాల్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఆలమూరు జూనియర్ అసిస్టెంట్ కె.సతీష్ మోహన్, జాయింట్ సెక్రటరీగా మండపేట టైపిస్ట్ కె.వీరేంద్రనాథ్, ట్రెజరర్‌గా కపిలేశ్వరపురం జూనియర్ అసిస్టెంట్ వైకె.చైతన్య, జిల్లా కౌన్సిలర్లుగా కపిలేశ్వరపురం, ఆలమూరు ఎఒలు రాజేంద్రప్రసాద్, ఎంవి.మెహర్ ప్రకాష్ ఎన్నిక కాబడిన కార్యవర్గంలో ఉన్నారు. దీంతో అసోసియేషన్ కమిటీని, జిల్లా ఎన్నికల అధారిటీ కమిటీ అభినందించింది.

నూతన కమిటీ సభ్యులు

శెట్టిబలిజ సంక్షేమ సంఘ పాలకవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - మండపేట

మండపేట నియోజకవర్గం, ఆలమూరు మండలం శెట్టిబలిజ సంఘాలకు చెందిన నూతన పాలకవర్గం ఎన్నిక ఆదివారం జరిగింది. స్థానిక మండపేట శెట్టిబలిజ కళ్యాణ మండపంలో ఎఎంసి ఛైర్మన్ చింతపల్లి రామకృష్ణ అధ్యక్షతన అన్ని సంఘాల నాయకులు, సంఘ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఎన్నిక నిర్వహించారు.అధ్యక్షులుగా రాయవరం మండలం చెల్లూరు గ్రామానికి చెందిన కొప్పిశెట్టి శ్రీను, వైస్ ప్రెసిడెంట్‌గా తాపేశ్వరం గ్రామానికి చెందిన వాసంశెట్టి వీరాంజనేయులు, సెక్రటరీగా మండపేటకు చెందిన పంపన శ్రీను, గౌరవ అధ్యక్షులుగా చింతపల్లి రామకష్ణ, పిల్లి గణేశ్వరరావు, కుక్కల రామారావు, బండి గోవిందు, గుత్తుల గోవిందు, నామాల చంద్ర బాబు, కాదా ప్రభాకర్ రావు, 20మంది సభ్యులుగా ఎన్నికయ్యారు. రామకృష్ణ మాట్లాడుతూ శెట్టి బలిజ కమ్యూనిటీ హాల్ అభివద్ధికి నూతన పాలకవర్గం కషి చేయాలన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మారేడు బాక సర్పంచ్ మట్టపర్తి గోవిందరాజు, తాపేశ్వరం సర్పంచ్ వాసంశెట్టి శ్రీనివాస్, గుత్తుల సూర్య చంద్ర రావు, బి.రామకృష్ణ, వెంకే వెంకటరావు, టేకిమూడి సత్తిబాబు, రాయుడు సురేష్, పలివెల వెంకన్న, గీసాల సత్తిబాబు, పలివెల జానకిరామయ్య, సంఘ సభ్యులు, పాల్గొన్నారు.

చెట్ల రామారావును సత్కరిస్తున్న వైసిపి నాయకులు

వైసిపి రాష్ట్ర బూత్ కమిటీ వింగ్ సెక్రటరీగా రామారావు

ప్రజాశక్తి - అయినవిల్లి

మాజీ సిఎం, వైసిపి అధ్యక్షుడు వైఎస్.జగన్ ఆదేశాల మేరకు వైసిపి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి మరియు పి.గన్నవరం నియోజకవర్గం కో-ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు సహకారంతో నూతనంగా ఎపి రాష్ట్ర బూత్ కమిటీ వింగ్ సెక్రెటరీగా చెట్ల రామారావు నియమితులయ్యారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన గహం వద్ద వైసిపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రామారావును వైసిపి నాయకులు దుశ్శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయారు. కార్యక్రమంలో కె.జగన్నాథపురం వైస్ ప్రెసిడెంట్ ఆకుమర్తి దుర్గారావు, ఎడిఆర్, మానేపల్లి వైస్ ప్రెసిడెంట్ ఉండ్రాజవరపు దుర్గారావు, పి.గన్నవరం మండల విద్యార్థి విభాగ అధ్యక్షుడు కొండేటి సురేష్ బాబు నాని, వైసిపి సోషల్ మీడియా యాక్టివిస్ట్ మంద దుర్గారావు, నేదునూరి ధనరాజ్, నేదునూరి ధన దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

న్యాయవాదిగా సర్పంచ్

ప్రజాశక్తి- పి.గన్నవరం

న్యాయవాది కావాలనే లక్ష్యాన్ని తన భర్త నాయుడు సహకారంతో కె.ముంజవరం సర్పంచ్ నాగలక్ష్మి సాధించారు. భర్త, ఇద్దరు పిల్లలతో కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూ సర్పంచ్‌గా ప్రజలకు సేవలందిస్తూ 2022 నుంచి 2025 మే వరకు కాకినాడలో ఎల్ఎల్‌బి చదివి లా పూర్తి చేశారు. డిగ్రీ పూర్తయిన 15 ఏళ్లకు ఆమె న్యాయవాదిగా పట్టా అందుకుని తన లక్ష్యాన్ని సాధించినట్టు తెలిపారు.

సర్పంచ్ నాగలక్ష్మి

నేటి నుంచి శరన్నవరాత్రి మహోత్సవాలు

ప్రజాశక్తి - మామిడికుదురు

అప్పనపల్లి బాల బాలాజీ ఆలయములో సోమవారం నుంచి శరన్నవరాత్ర మహోత్సవాలు, ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ సహాయ కమిషనర్ ఎం.సత్యనారాయణ రాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెదపట్నం లంకలో కనకదుర్గమ్మ ఆలయంలో శింగంశెట్టి సత్యనారాయణ మూర్తి, రామలక్ష్మి దంపతులచే శత చండీయాగ కలశస్థాపన చేస్తారననిర్వాహక కమిటీ తెలిపింది. ఈదరాడ పాశర్లపూడి బాడవ, అప్పనపల్లి బాడవ, మగటపల్లి గాయత్రి పీఠము, మామిడికుదురు అమ్మవారి ఆలయాల్లో శరన్నవరాత్రి మహోత్సవాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహక కమిటీ తెలిపింది

నూకాంబిక ఆలయ అభివృద్ధికి చర్యలు

ప్రజాశక్తి - ఆలమూరు

చింతలూరు నూకాంబిక అమ్మవారి ఆలయ ఇఒ ఉండవల్లి వీర్రాజు చౌదరి, గ్రామ పెద్దలు, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆలయ అభివద్ధికి చర్యలు చేపట్టారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఇందులో భాగంగా ముఖమండపం, ఆల య ప్రాకారాలు, గాలిగోపురాల నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించి ఆచరిస్తూ ఆలయ రూపరేఖ ల లో మార్పులు చేస్తూ నిర్మాణాలు చేస్తున్నట్లు తెలిపారు.ఆలయ అభివద్ధికి సహకారాన్ని అందిస్తున్న దాత లు ఉన్నారని వారికి అభినందనలు తెలియజేశారు. రాబోయే రోజులలో యాత్రికులకు అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో తీసుకువస్తున్నట్లు ఇఒ వివరించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు గన్ని వెంకట్రావు, వైట్ల శేషుబాబు, పెద్దింటి కాశి, వైట్ల గంగరాజు, దొమ్మేటి రామకృష్ణ, దాసరి శ్రీను, చనుమోలు గణేష్, పెద్దింటి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి రాష్ట్ర ఎస్‌సి సెల్ కార్యదర్శిగా సుధాకర్

ప్రజాశక్తి - మండపేట

వైసిపి రాష్ట్ర ఎస్‌సి సెల్ కార్యదర్శిగా మండపేట మండలం ఏడిదకు చెందిన పలివెల సుధాకర్ నియమితులయ్యారు. సుధాకర్ పార్టీ ఆవిర్భావం నుంచి పాపారాయుడు వెన్నంటే ఉంటూ పార్టీకి సేవలందించారు. 2022 నుండి ఏడిద వైసిపి గ్రామ అధ్యక్షులుగా, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యునిగానూ, మండపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా గత వైసిపి హయాంలో పని చేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన ఎంఎల్‌ఎ తోట త్రిమూర్తులు, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసిపి అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి కర్రి పాపారాయుడులకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను నిర్వహిస్తామని, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. సుధాకర్ నియామకంపైపలువురు అభినందనలు తెలిపారు.

600 మందికి ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - ఆలమూరు

చెముడులంక శ్రీకష్ణదేవరాయ కాపు కళ్యాణ మండపంలో సింగలూరి కావ్య గుణసుధ జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన వైద్య శిబిరంలో 600 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. హెల్పి ంగ్ హాండ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. ముందుగా కావ్య గుణసుధ చిత్రపటానికి ప్రముఖులు పలువురు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైసిపి మండల కన్వీనర్, సర్పంచ్ తమ్మన శ్రీనివాస్ మాట్లాడుతూ పేదల కోసం చేసే ఇటువంటి ఉచిత సేవలు స్ఫూర్తిదాయకమని సంస్థ సభ్యులను అభినందించారు. అనంతరం శిబిరంలో సుమారు 600 మందికి ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి, మందులను పంపి ణీ చేశారు. కార్యక్రమంలో నేతలు చంద్రశేఖర్, అడపాల శ్రీనివాస్, ఎ.ఆదినారాయణ, సంస్థ ఛైర్మన్ సుధీర్, వైస్ ఛైర్మన్ సుప్రజ, కార్యదర్శి రవితేజ, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ కార్యదర్శిని కలిసిన రైతులు

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి వ్యవసాయ శాఖ కార్యదర్శి చౌదరి మొహమ్మద్ ఆసిన్‌ను రైతు సంఘ ప్రతినిధులు కలిశారు. ఆదివారం యానాంలో పర్యటించిన ఆయనను వ్యవసాయ శాఖ డివి శివసుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో పలువురు రైతులు కలిసి పలు సమస్యలను వివరించారు. ట్రాక్టర్ల కొరకు ఐదు నెలల క్రితం డబ్బులు చెల్లించామని, కానీ ఇప్పటివరకు అవి రాలేదని అన్నారు. త్వరగా వాటిని రప్పించి రైతులకు అందజేయాలని కోరారు. అనం తరం వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మాజేటి సత్యభాస్కర్, కోన వెంకట్రారావు, నల్లా వెంకన్న, గోపాలకృష్ణ, కొండమూరి భాస్కరరావు, మొలగజ్జల ఆనందరావు, కంచర్ల చిన్నబ్బాయి, జోగిరాజు పాల్గొన్నారు.

నందన్ ట్రేడింగ్ కొ

E-AUCTION NOTICE

E-AUCTION FOR WATER AFFECTED COPRA STOCK 1500 Bags 75000Kg

E.Auction Forms are invited from Interested Buyers for the E- Auction for water affected Copra Stock-1500 Bags 75000 Kg on As is where is & No complaind Basis Belonging to M/s.Nandan Trading Co, Copra & Coconut Merchants & Comission Agent, Near Telephone Exchange Ambajipet E.G.Dt. A.P. As is where is Basis, No Cpmplaint Basis with all its Debbects As per CVC Guidelines

The Offered Material can be inspected Between 21to27th (Both Inclusive) After the Prior Appointment with Mr.A.Satya Subba Rao at 9440103409 for Participating in Above E-Auction to be held on 29-09-2025, 2.15PM

Please Contact Indian Salvage Settler at 919636548111

నందన్ ట్రేడింగ్ కొ

ఇ-వేలం నోటీసు

నీటి ప్రభావిత ఎండు కొబ్బరి స్టాక్ 1500 బ్యాగుల 75000 కిలోల కోసం ఇ-వేలం

నీటి ప్రభావిత ఎండు కొబ్బరి స్టాక్-1500 బ్యాగుల 75000 కిలోల కోసం ఇ-వేలం కోసం ఆసక్తిగల కొనుగోలుదారుల నుండి ఇ.వేలం ఫారంలను ఆహ్వానించారు. ఉన్నచోట & ఎటువంటి ఫిర్యాదు లేనీ ప్రాతి ప్రాతిపదికన మెస్సర్స్. నందన్ ట్రేడింగ్ కో, కొప్రా & కొబ్బరి కాయలు వ్యాపారులు & కమిషన్ ఏజెంట్, టెలిఫోన్ ఎక్స్చేంజ్ సమీపంలో అంబాజీపేట ఈ.జి.డి టి. ఎ.పి . బేసిస్ ఎక్కడ ఉందో అలాగే, సి వి సి మార్గదర్శకాల ప్రకారం దాని అన్ని ప్రభావాలలో ఫిర్యాదు లేని ప్రాతిపదికన.

29-09-2025 తేదిన, 2.15 PM న జరిగే పైన పేర్కొన్న ఇ-వేలంలో పాల్గొనడానికి 9440103409 నంబర్‌లో Mr.ఎ. సత్య సుబ్బారావుతో ముందస్తు అపాయింట్‌మెంట్ తర్వాత 21 నుండి 27వ తేదీ వరకు (రెండూ కలిపి) ఆఫర్ చేయబడిన మెటీరియల్‌ను తనిఖీ చేయవచ్చు.

దయచేసి ఇండియన్ సాల్వేజ్ సెటిలర్‌ను 919636548111 నంబర్‌లో సంప్రదించండి.

విశ్వబ్రాహ్మణ సమస్యలపై మంత్రికి వినతి

వినతిపత్రం అందజేస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు

ప్రజాశక్తి - రామచంద్రపురం

జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ర్యాలీ రాజశేఖర్ తాళాబత్తుల మురళి ఆధ్వర్యంలో మంత్రి వాసంశెట్టి సుభాష్ ని కలిసి విశ్వబ్రాహ్మణ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. స్వర్ణకారులు, వడ్రంగులు, కంచర పనివారు, శిల్ప పనివారు, కమ్మర పనివారు గానీ 10 సెంట్లు ప్రభుత్వ స్థలం కేటాయించి జిఒ నెంబర్ 85ని పునరుద్ధరించాలని కోరారు. ఇండస్ట్రీస్ కారిడార్ ఏర్పాటు చేయమని, వడ్రంగి పనివారికి పివిసి డోర్స్ అల్యూమినియం డోర్స్ మిషనరీ స్వర్ణకారులకి త్రీడీ కాస్టింగ్ మిషన్స్, వాల్స్ మిషన్స్, కంచర పని వారికి దేవస్థానంలో పని ఇమ్మని, కమ్మర పనివారికి సిఎన్‌జి మిషన్స్, శిల్పి పని వారికి రాయితీ మీద రాయి ఇప్పించి లేటెస్ట్ మిషనరీ అందజేయాలని మంత్రిని కోరారు. వారి విన తులపై స్పందించిన మంత్రి కచ్చితంగా చేసి పెడతామని అన్నారు కార్యక్రమంలో రాష్ట్ర క్రమ శిక్షణా సంఘం ఛైర్మన్ దార్ల పాపయ్య చార్యులు జిల్లా క్రమశిక్షణ సంఘం ఛైర్మన్ తాళా బత్తుల అప్పలా చార్యులు, గౌరవ సలహాదారులు , నల్లమాటి నాగబాబు, వీరమల్ల సందీప్, మురళి, అధికార ప్రతినిధి గానాల సాయి, వర్కింగ్ ప్రెసిడెంట్ కోటేశ్వరావు, ఉపాధ్యక్షులు కోటిపల్లి కృష్ణ మాచార్యులు, కోశాధికారి కోసనా భీమశంకర్, ప్రచార కార్యదర్శి పోలరాజు, విన్నకోట రాధాకృష్ణ హరీష, ఎఇ గవరచార్యులు, అను పోజు సాంబ మూర్తి బ్రహ్మశ్రీ రాజా తదితరులు పాల్గొన్నారు.

నేడు యుటిఎఫ్ హోమ్‌లో సదస్సు

ప్రజాశక్తి - కాకినాడ

నగరంలోని యుటిఎఫ్ హోంలో సోమవారం సాయంత్రం 5 గంటలకు ఆర్‌విఎన్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో 'భారత్ పొరుగు దేశాల్లో జరుగుతున్న పరిణామాలు - నేర్పుతున్న పాఠాలు' అనే అంశంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు స్టడీ సర్కిల్ కన్వీనర్ ఎన్.గోవిందరాజులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు, యువతకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. సోమవారం సాయంత్రం 5 గంటలకు జరిగే సదస్సులో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

పాస్‌పోర్ట్ పోయినది

తాళ్ళరేవు మండలం రంగనాయకపురం తాళ్ళరేవు గ్రామ పంచాయితీ, కాకినాడ జిల్లా గ్రామ కాపురస్తులగు మేడపాటి వెంకటలక్ష్మి,W/o.లోవరాజు కు సంబంధించిన పాస్‌పోర్టు జిరాక్స్ నిమిత్తం **ది.22-08-2025** తేదిన ఆటోలో వచ్చుచుండగా మార్గం వధ్యలో పడిపోయినది. పాస్‌పోర్ట్ **నెం.1051400** ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్ నందు తెలుపగలరు.

మేడపాటి వెంకటలక్ష్మి
W/o.లోవరాజు, రంగనాయకపురం
తాళ్ళరేవు మండలం, కాకినాడ జిల్లా
సెల్. 9949630246

మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

HMOP 51/2025

Between:-

సుధా లక్ష్మి ...పిటీషనర్

మరియు

సుధా లక్ష్మీపతి రావు తండ్రి నూకరాజు, C/o. పి. శ్రీనివాస్, వయస్సు 45 సం॥లు, హిందూ, ఎంప్లాయ్, బి.సికాలనీ, మల్లేపల్లి గ్రామం,గండేపల్లి మండలం, పిఠాపురం J.C.J.C. లిమిట్స్
...రెస్పాండెంట్

పై గ్రందములో మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపిననూ బుద్ధిపూర్వకముగ పుచ్చుకొనక ఎవైడ్ చేయుచున్నందున శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం **ది.06-10-2025** వసం॥ము తేదీన మీరు పై కోర్టువారి ఎదుట హాజరై ఉదయం **గం॥.10.30** ని॥లకు మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల పై గ్రందము మీ పరోక్షమున తీర్మానింపబడునని తెలియజేయడమైనది.

పి.రాజేంద్రప్రసాదరావు
అడ్వకేట్, పిఠాపురం
సెల్.9440771414

ప్రకటన

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి వారి కోర్టులో (సీనియర్ డివిజన్)

O.S. 43/2024

బిట్వీన్:

సుగ్గు సుబ్రహ్మణ్య శ్రీనివాస్ ప్రసాద్
@ శ్రీనివాస్ సుబ్రహ్మణ్య ప్రసాద్ -వాది

అండ్

తిరంశెట్టి సూర్యనారాయణమూర్తి, S/o. మంత్రాల స్వామి, వ్యాపారము, డో.నెం. 12-1-5/1, పద్మినీపేట, అమలాపురం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా. -ప్రతివాది

పై నెంబర్ దావాలో మీ మీద వాది ది. 11-09-2022 న వ్రాయించి యిచ్చిన Promissory note బాకీ రూ. 16,00,000/- అందలి వడ్డీ యావత్తు వసూలు నిమిత్తం మీ మీద దావా చేసినారు. మీకు అనేక పర్యాయాలు శ్రీ కోర్టు వారు ద్వారా సమన్లు పంపించినను మీరు పుచ్చుకొనుట లేనందున శ్రీ కోర్టు వారు న్యూస్ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియపరచమని ఆదేశాలు జారీ చేసినారు. కాబట్టి వాయిదా **ది. 25-09-2025వ తేదీకి ఉన్నది.** కాబట్టి వాయిదాకి మీరు స్వయంగా గాని, లేదా న్యాయవాది ద్వారా గాని మీరు **ఉదయం గం॥ 10.30లకు** హాజరు అయ్యి సంజాయిషీ యిచ్చుకోవలెను. లేని యెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానము చేయుదురు.

(బై ఆర్డర్ ఆఫ్ ది కోర్టు)

వీరిన సాయి, అడ్వకేట్
అమలాపురం, సెల్: 9848615771

IN THE COURT OF THE 12TH ADDL.DISTRICT JUDGE-CUM-MACT, PITHAPURAM

M.V.O.P.No.36/2024

Between:-

తాకాసి శివ ...పిటీషనర్

మరియు

దన్నిన శేఖర్ వగైరా ...రెస్పాండెంట్లు

1st Respondent: దన్నిన శేఖర్ S/o వెంకటేశ్వ్రరావు, వయస్సు 43సం॥లు,JCB డ్రైవర్, మట్టపల్లి వారి వీధి, సామర్లకోట.

పై నెంబరు వ్యాజ్యము నందు 1st Respondent కు కోర్టు ద్వారా ఎన్నిమార్లు సమన్లు పంపినను కోర్టు సమన్లు అమలు కాకుండా తప్పించుకొనుచున్నారు. కావున **ది.03-10-2025** తేదీ ఉదయం **10.30ని॥లకు** కోర్టు యెదుట వ్యక్తిగతంగా కాని ప్లీడరు గారి ద్వారా గాని హాజరు కావలెను. అట్లు హాజరు కాని యెడల మీ పరోక్షములో కేసు నిర్ణయింపబడును శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము తెలియపర్చడమైనది.

జి.డి.ప్రసన్న కుమార్
అడ్వకేట్, పిఠాపురం
సెల్.9395389211

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

E.P.No.7/2021,O.S.No.163/2013

Between:-

మోపూరి దుర్గా ప్రసాద్ ...DHR

మరియు

కడలి వీరవెంకట సత్యనారాయణ S/o. (లేటు) నారాయణ, 10వ మైలు రాయి Opp. ఎలిమెంటరీ స్కూల్,ఠాణేలంకమొండి, ఠాణేలంక, ముమ్మిడివరంJ.C.J ...JDR

పై నెంబరు డిక్రి ప్రకారం, DHR వాద్కి, JDR ప్రతివాది వల్ల రావలసిన డిక్రి బాకి మొత్తం రాబట్టు కొనుటకు JDR తాలూకు యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని పై కోర్టు వారి ఎదుట **ది.06-10-2025** సం॥రం తేదీని ఉదయం గం **10.30ని॥లు** లగాయిత వేలం వేయబడును. కావున పాటదార్లు 1/4 వంతు ధరావత్తు సొమ్ముతో హాజరయి వేలం పాట పాడుకొన వచ్చును. అవసరమైన సంజాయిషి DHR అడ్వకేటు గారు ఆఫీసునందు తెలుసుకొనవలెను.

వేలం ఆస్తి వివరం

ఇదివరలో తూర్పుగోదావరి జిల్లా ప్రస్తుతం B.R.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ముమ్మిడివరం సబ్‌రిజిష్ట్రీలో చేరిన ముమ్మిడివరం గ్రామపంచాయి ఏరియాలోని ముమ్మిడివరం గ్రామం తాలూకు జిరాయితి మెర్క R.S.No.7/5 రు.య.0.27 ట్లు భూమికి హద్దులు.

తూర్పు :- నడింపల్లి సీతాపతి రాజు గారు భూమి
దక్షిణం :- కడలి సత్యనారాయణ గారు భూమి
పడమర:- కడలి రామన్న గారు వగయిరాలు భూమి
ఉత్తరం:- దాట్ల వెంకట సూర్యనారాయణ రాజు గారు భూమి.

సదరు హద్దులు మద్యగల య 0.27ట్లు మెర్క భూమి నానా విధ ఫల వృక్షములు, ఏవత్తు యీజిమెంటు హక్కులు, సర్వం సహా.

DHR కిమ్మత్తు రు.1,50,000/-
అమీనా కిమ్మత్తు రు. 19,44,000/-
JDR కిమ్మత్తు రు. తెలియపర్చలేదు.

సి.సీతారామరాజు
వి.నాగేశ్వరరావు
అమలాపురం అడ్వకేట్స్,సెల్:9948882983
ది.20-09-2025 అమలాపురం